విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell:9247819181, 8309605189




TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA


హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | ఆదివారం 7 జులై 2024 | పేజీలు : 4 వెల : రూ.2


## అమర్‌నాథ్ యాత్రను తాత్కాలికంగా నిలిపివేత..



**మన వార్త** వర్షాల కారణంగా అమర్‌నాథ్ యాత్రను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు అధికారులు శనివారం ప్రకటించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ నిర్ణయం తీసుకున్నారు.రెండు మార్గాల్లోనూ యాత్రను నిలిపివేసినట్టు స్పష్టం చేశారు. బాల్తాల్, పహల్గాం మార్గాల్లో గత రాత్రి నుంచి వర్షాలు కురుస్తుండడంతో యాత్రికుల భద్రత నిమిత్తం ఈ చర్య తీసుకున్నట్లు వివరించారు. శనివారం భారీ వర్షాలు పడే అవకాశం లేదని, అయితే.. అక్కడక్కడా జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేయడంతో అప్రమత్తతలో భాగంగా అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. అమర్‌నాథ్ ఆలయ గుహ, శేషనాగ్ శిఖరం వద్ద ఉష్ణోగ్రత గరిష్ఠంగా 15 డిగ్రీల సెల్సియస్ వరకు ఉంటుందని, ఇక రాత్రి సమయంలో ఉష్ణోగ్రతలు 5 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోవచ్చని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇక రాగల 4 రోజులలో పెద్ద వర్షపాతం ఉండదని, అయితే ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని పేర్కొంది.మంచు లింగాన్ని దర్శించుకునేందుకు..కాగా 3,800 మీటర్ల ఎత్తులో సహజసిద్ధంగా ఏర్పడిన మంచు లింగాన్ని దర్శించుకునేందుకు భక్తులు ఈ ఏడాది కూడా పోటెత్తుతున్నారు. ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్ర జూన్ 29న ప్రారంభమవగా ఇప్పటివరకు 1.50 లక్షల మంది భక్తులు దర్శించుకున్నారని అంచనాగా ఉంది. ఇక ఆగస్టు 19న యాత్ర ముగుస్తుంది. కాగా గతేడాది మొత్తం 4.5 లక్షల మంది యాత్రికులు శివలింగాన్ని దర్శించుకున్నారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న ఎమ్మెల్యే...
## బీఆర్ఎస్ పార్టీకి వరుసుగా షాకులు



**మన వార్త** రాష్ట్రంలో అధికారం కోల్పోయి, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న బీఆర్ఎస్ పార్టీకి వరుసుగా షాకులు తగులుతున్నాయి.కారు గుర్తుపై గెలిచిన పలువురు ఎమ్మెల్యేలు ఇప్పటికే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. గురువారం అర్ధరాత్రి ఆరుగురు ఎమ్మెల్సీలు ఆ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ క్రమంలోనే గులాబీ బాస్‌కు మరో ఝలక్ తగిలింది. తాజాగా, గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి శనివారం ఉదయం సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు సీఎం రేవంత్ కృష్ణమోహన్ రెడ్డికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి సాదరంగా ఆహ్వానించారు. కాగా, రేపు మరో ఆరుగురు ఎమ్మెల్యేలు కారు దిగి హస్తం పార్టీలో చేరుతారనే ప్రచారం జోరుగా జరుగుతోంది.

## పార్థీ గ్యాంగ్‌ను చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు..




**మన వార్త** హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి వెంట దోపిడీలతో పాటు ఇండ్లలో దొంగతనాలు చేస్తున్న కరుడు గట్టిన పార్థీ గ్యాంగ్?ను పోలీసులు హైడ్రామా మధ్య అదుపులోకి తీసుకున్నారు. పక్కా సమాచారంతో ముఠా సభ్యులు ప్రయాణిస్తున్న ఆటోను 12 కిలోమీటర్లు వెంబడించారు. పెద్ద అంబర్‌పేట్ ఔటర్ రింగు రోడ్డు సమీపంలో వారు ఆటో దిగుతున్న టైంలో పట్టుకునేందుకు ప్రయత్నించగా ఓ దొంగ స్క్రూ డ్రైవర్‌తో కానిస్టేబుల్‌పై దాడి చేశాడు. మరో దొంగ కూడా అదే కానిస్టేబుల్‌పై కత్తితో దాడి చేయబోగా, అప్రమత్తమై మరో పోలీసు గాల్లోకి మూడు రౌండ్ల కాల్పులు జరిపాడు. తర్వాత దొంగలు ప్రతిఘటించడం ఆపెయ్యడంతో అదుపులోకి తీసుకున్నారు. గ్యాంగ్‌లోని మరో ఇద్దరి కోసం పోలీసుల బృందం మహారాష్ట్రకు వెళ్లింది.సవాల్?గా మారిన గ్యాంగ్?...జాతీయ రహదారి వెంట దోపిడీలు, దొంగతనాలు, హత్యలతో పోలీసులకు పార్థీ ముఠా సవాల్ ?విసిరింది. ఈ క్రమంలో నెల క్రితం నల్లగొండ జిల్లా కట్టంగూరు సమీపంలో 10 వేల కోసం ఓ డ్రైవర్?ను ఈ ముఠా చంపేసింది. మరిన్ని దోపిడీలు, దొంగతనాలతో పోలీసుల కంటి మీద కునుకు లేకుండా చేయడంతో నల్లగొండ ఎస్పీ నేతృత్వంలో స్పెషల్ ?టీమ్ ?ఏర్పాటు చేశారు.మోడ్? ఆఫ్? ఆపరేషన్?ను బట్టి ఇదంతా పార్థీ ముఠానే చేస్తుందని గుర్తించిన పోలీసులు వారి కోసం గాలింపు మొదలుపెట్టారు. దోపిడీలు, దొంగతనాలు జరిగిన ప్రాంతాల్లో, అదే సమయంలో ఔట్‌గోయింగ్, ఇన్ కమింగ్‌తో కాల్స్ వివరాలను విశ్లేషించారు. ఇందులో ఒక నంబర్?ను గుర్తించగా, గురువారం ఆ నంబర్ ?నుంచి ఒకరు అతడి కుటుంబసభ్యులకు ఫోన్ చేశాడు. దాని లోకేషన్ అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద ఉన్న గుట్టపై ఆలయ సమీపంలో ఉన్నట్లు తేలింది. దాని ఆధారంగా పోలీసులు వెళ్లి పరిశీలించి..పార్థీ గ్యాంగ్? కదలికలపై నిఘా పెట్టారు. సినీ ఫక్కీలో వేట...దొంగలు శుక్రవారం ఎల్‌బీనగర్ వెళ్లేందుకు రంగారెడ్డి జిల్లా కొత్తగూడ పండ్ల మార్కెట్ వద్ద ఆటో ఎక్కారు. అక్కడి నుంచి ఔటర్ రింగు రోడ్డు వరకు వెళ్లారు. ఆటోలోని ఓ ప్రయాణికురాలిని దింపేందుకు డ్రైవర్ ఔటర్ వద్ద ఆపాడు. అదే టైంలో ఓ దొంగ దిగేందుకు సిద్ధం కాగా పోలీస్ ?టీం ఆటోను చుట్టుముట్టింది. గ్రహించిన దొంగలు ఓ కానిస్టేబుల్?పై స్క్రూ డ్రైవర్, కత్తులతో దాడికి యత్నించారు. దీంతో పోలీసులు గాల్లోకి మూడు రౌండ్లు కాల్పులు జరపగా దొంగలు భయపడి వెనక్కి తగ్గారు.దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని నల్లగొండ సెంట్రల్ క్రైమ్‌స్టేషన్‌కు తరలించారు. గ్యాంగ్‌లోని మరో ఇద్దరి కోసం పోలీసు టీం మహారాష్ట్రకు వెళ్లినట్లు సమాచారం. నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ పార్థీ గ్యాంగ్?కు సంబంధించి నలుగురు నిందితులు అదుపులో ఉన్నారని, విచారణ కొనసాగుతోందన్నారు.

## పంత్...మీ అమ్మే నాకు ధైర్యం చెప్పింది...




**మన వార్త** కారు యాక్సిడెంట్‌లో తీవ్ర గాయాల పాలై 18 నెలల్లోనే కోలుకొని రీఎంట్రీ ఇచ్చిన రిషబ్ పంత్ తన తప్పిదం వల్లే ఆ ప్రమాదం జరిగిందని ప్రధాని నరేంద్ర మోదీకి చెప్పాడు.టీ20 వరల్డ్ కప్ నెగ్గిన టీమిండియా మెంబర్స్ గురువారం మోదీని కలిశారు. ఈ సందర్భంగా ఒక్కో ఆటగాడితో మాట్లాడిన మోదీ.. పంత్‌కు యాక్సిడెంట్ అయినప్పుడు అతని తల్లి సరోజ్‌కి ఫోన్ చేసి మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ సమయంలో పంత్ కోలుకుంటాడని నమ్మకం వ్యక్తం చేసిన ఆమె ఒక దశలో తనకే ధైర్యం చెప్పిందని మోదీ తెలిపారు. 'మీకు యాక్సిడెంట్ అయినప్పుడు నేను మీ అమ్మగారికి ఫోన్‌కు చేసి మాట్లాడాను. తదుపరి చికిత్స కోసం విదేశాలకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందా అని డాక్టర్లను కూడా ఆరా తీశాను. ఆ టైమ్‌లో మీరు కచ్చితంగా కోలుకుంటారని మీ అమ్మ చాలా నమ్మకంగా ఉన్నారు. ఆమెతో మాట్లాడుతుంటే తను నాకే ధైర్యం చెబుతున్నట్టు అనిపించింది. అలాంటి తల్లి దీవెనలు పొందిన వ్యక్తి కచ్చితంగా ఏదో ఒకటి సాధిస్తాడని నాకు అప్పుడే అర్థమైంది. ఆ ప్రమాదం మీ తప్పే అని ఒప్పుకోవడం నాకు బాగా నచ్చింది. అంత పెద్ద ప్రమాదం తర్వాత కోలుకొని, తిరిగి మైదానంలోకి వచ్చిన తీరు అందరికీ స్ఫూర్తిదాయకం' అని మోదీ అభిప్రాయపడ్డారు.

## తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం..

**మన వార్త** హైదరాబాద్‌లోని ప్రజాభవన్ వేదికగా తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ప్రారంభమైంది. ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సమావేశంలో పాల్గొన్నారు.అలాగే తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, ఏపీ నుంచి మంత్రులు అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్ధన్ రెడ్డి, కందుల దుర్గేష్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఇరు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో పాటు.. ముఖ్య విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రజాభవన్‌కు చేరుకోగాలనే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు రేవంత్, భట్టి విక్రమార్క స్వాగతం పలికారు. రేవంత్ ఎలా ఉన్నావంటూ చంద్రబాబు ఆప్యాయంగా పలకరించారు. కొద్దిసేపు ఇద్దరు నేతలు మాట్లాడుకున్న తర్వాత సమావేశం ప్రారంభమైంది. ప్రస్తుతం అధికారుల సమక్షంలో విభజన చట్టంలో అంశాలు, ఆస్తుల పంపకంపై చర్చిస్తున్నారు.ఇరు రాష్ట్రాల నుంచి డిమాండ్లు..ఇద్దరు సీఎంల భేటీలో దీర్ఘకాలంగా పరిష్కారం కానీ సమస్యలకు సొల్యూషన్ దొరుకుతుందని తెలుగురాష్ట్రాల ప్రజలు ఆశిస్తున్నారు. ఏపీ కొన్ని డిమాండ్లను తెలంగాణ ప్రభుత్వం ముందు పెట్టగా.. తెలంగాణ కొన్ని డిమాండ్లను ఏపీ ప్రభుత్వం ముందు పెడుతోంది. 2014లో టీడీపీ ప్రభుత్వం ఏర్పడటానికి ముందు భవిష్యత్తులో పోలవరం ప్రాజెక్టుకు ఎటువంటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు ఏడు మండలాలను ఏపీలో కలపాలని చంద్రబాబునాయుడు కోరగా.. కేంద్రప్రభుత్వం సుముఖంగా స్పందించి.. ఏడు మండలాలను ఏపీలో విలీనం చేసింది. ఆ నిర్ణయాన్ని అప్పటి తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకించింది. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం కూడా విలీన మండలాలను తెలంగాణలో కలపాలని కోరుతోంది. ఇది పక్కనపెడితే మిగిలిన అంశాల్లో ఎక్కువ అంశాలకు ఈ సమావేశంలో పరిష్కారం దొరికే అవకాశం ఉంది.





మన వార్త
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## సింగరేణి ఎదుర్కొంటున్న సమస్యకు ఫుల్‌స్టాప్



హైదరాబాద్ మన వార్త : ఎన్నో ఏళ్లుగా సింగరేణి ఎదుర్కొంటున్న సమస్యకు ఫుల్‌స్టాప్ పెట్టారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. ఆగష్టు 13, 2015న 10 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ఒడిశాలోని నైనీ బొగ్గు గనిని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్(ఎస్‌సీసీఎల్)కు కేటాయించింది కేంద్ర ప్రభుత్వం. అయితే అక్టోబర్ 2022లో స్టేజి-2 ఫారెస్ట్ క్లియరెన్స్ అందిన తర్వాత అటవీ భూమిని అప్పగించడంలో ఒడిశాకు చెందిన నైనీ బొగ్గు గని తీవ్ర జాప్యాన్ని ఎదుర్కొంటుంది. దీని వల్ల గని కార్యాచరణలో కూడా అసాధారణమైన ఆలస్యం కలుగుతోంది. ఈ సమస్య ఇటీవల కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి వెళ్లడంతో ఆయన వెంటనే ఒడిశా ప్రభుత్వంతో విస్తృత స్థాయి చర్చలు జరిపారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను పరిష్కరించి, గనిని వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు ఒడిశా ప్రభుత్వం సహకరించాలని కోరారు. ఒడిశా ప్రభుత్వం కూడా దీనికి అంగీకారం తెలపడంతో జూలై 4న, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌కు 643 హెక్టార్ల అటవీ భూమిని అప్పగించడానికి ఆమోదం వచ్చింది. ఈ సమస్యను త్వరతగిన పరిష్కరించడంలో సహాయపడిన ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాంఝీకి ధన్యవాదాలు తెలిపారు కిషన్ రెడ్డి. త్వరలోనే ఎస్‌సీసీఎల్ గని నుంచి ఉత్పత్తిని ప్రారంభిస్తుందని తద్వారా తెలంగాణ ఇంధన భద్రత అవసరాలు మరింత బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు కేంద్రమంత్రి.

## సుజాతనగర్ ప్రజలులకు బస్సులు షెల్టర్లు అందుబాటులోకి వస్తాయి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 6 ( అనువార్త ప్రతినిధి ఫాల్గుణ)** సుజాతనగర్ ఆర్టీసీ బస్ ఆఫీసర్ కండక్టర్ రఫీ (ట్రైలర్ రఫీ) సుజాతనగర్ ఆర్టీసీ బస్సులు ఎక్స్ ప్రెస్ లు నిలుపుదలకు ప్రత్యేకంగా మాట్లాడి బస్ స్టాప్ ను ఏర్పాటు చేయించారు. అలాగే సుజాతనగర్ మెయిన్ రోడ్ జాతీయ రహదారి ప్రక్కన 2 ప్రత్యేక బస్ షెల్టర్ ల ను ఏర్పాటుకు వారి ద్వారా తీసుకువచ్చే ప్రయత్నం కూడా చేశారు. ప్రజల సహకారంతో ఏర్పాటు చేయడం జరుగుతుంది అని ఆర్టీసీ బస్ ఆఫీసర్ గా ఉన్న రఫీ తెలిపారు. ఈ విషయమై సుజాతనగర్ ప్రజలు అధికారులకు సహకారం అందిస్తే సుజాతనగర్ జాతీయ రహదారి ప్రక్కన రెండు బస్ షెల్టర్ లు అందుబాటులోకి వస్తాయి ప్రజలు సహకారం అందించగలరు.

## డాక్టర్ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 6 (మనవార్త ప్రతినిధి ఫాల్గుణ)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ డాక్టర్ జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో: ఏబ్లాక్ అద్యక్షులు చావా వీరయ్య చౌదరి,పాల్వంచ పట్టణ మండల ఓబీసీ అద్యక్షులు చారి,కట్ట సోమయ్య,పాల్వంచ మండల అధ్యక్షులు గద్దల రమేష్,అశ్వారావుపేట ఎల్డిఎం కో ఆర్డినేటర్ బద్ది కిషోర్,బత్తుల వెంకటేశ్వరావు, గొడ్ల మోహన్ రావు,దండోరా శ్రీనివాస్,మధు,గణేష్,సాంబయ్య,కోటి తదితరులు పాల్గొన్నారు

## బొగ్గు బ్లాక్ ల వేలానికి వ్యతిరేకంగా AITUCఆధ్వర్యంలో
### రిలే నిరాహార దీక్షలు...



**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 6 (మన వార్త ప్రతినిధి సి హెచ్ వెంకటేశ్వర్లు)** బొగ్గు బ్లాక్ ల వేలాన్ని వ్యతిరేకిస్తూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్-ఏఐటియుసి ఆధ్వర్యంలో దశల వారి పోరాటంలో భాగంగా శనివారం నాడు కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు రిలే నిరాహార దీక్షలు ప్రారంభమైనాయి. ఈ దీక్షలో సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ తరపున పాల్గొని మద్దతు తెలియజేశారు.

## శ్యామ ప్రసాద్ ముఖర్జీ బాటలో నడవాలి ...



**-చెన్నమనేని వికాస్ రావ్..**

**చందుర్తి మండల్, జులై 06: (మన వార్త ప్రతినిధి ముఖేష్):**భారతీయ జనసంగ్ వ్యవస్థాపకులు శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా చందుర్తి మండలకేంద్రంలో బీజేపీ వేములవాడ నియోజకవర్గం అభ్యర్థి డాక్టర్ చెన్నమనేని వికాస్ మొక్కను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత శ్యామ ప్రసాద్ ముఖర్జీ బాటలో నడవాలని, కుటుంబంతో పాటు దేశాన్ని కూడా పరిరక్షించాలని, వారి సేవలు ఇప్పటికీ సమాజాన్ని ఏ విధంగా ప్రభావితం చేస్తున్నాయో వివరించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష్, ప్రధాన కార్యదర్శులు చింతకుంట గంగాధర్, చిర్రం తిరుపతి, నాయకులు పెరుక గంగరాజు, రాంరెడ్డి వెంకట్ రెడ్డి, వంకాయల కార్తీక్, బందెల వెంకటేష్, ఆది రవి, అంబాల శ్రీకాంత్, గడికొప్పుల జీవన్, మొకిలే విజేందర్, బోరుగాయ తిరుపతి, సాన జలందర్, పెరుక రంజిత్, ఎల్లల తిరుపతి రెడ్డి, నేతికుంట బాలరాజు, బొంబోతుల ప్రశాంత్, మరుపాక దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ భూములను లీజుల పేరిట అన్యాక్రాంతం



**- ఓయూలో లీజు కు ఇచ్చిన స్థలాలలో సైన్ బోర్డులను ఏర్పాటు చేయండి...**

**- బహుజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ కు వినతిపత్రం...**

**హైదరాబాద్ ఇంచార్జి భాస్కర్ చారి, జులై 6, (మన వార్త)** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో లీజు స్థలాలలో ఓయూ బోర్డులను ఏర్పాటు చేయడంలో చాలా జాప్యం జరుగుతుంది. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ మరియు వివిధ లీవ్స్ స్థలాలలో తక్షణం బోర్డులు ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని తీసుకోవాలని ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ కి వినతి పత్రం ఇవ్వడమైనది. ఓయూ భూములను కాపాడే క్రమంలో అధికార యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని బహుజన్ స్టూడెంట్స్ జాక్ చైర్మన్, బిఎస్ఎఫ్ రాష్ట్రఅధ్యక్షుడు, వేల్పుల సంజయ్ డిమాండ్ చేయడమైనది. లేనియెడల అధికారుల తీరును ఎండగట్టాల్సి వస్తుందని భవిష్యత్ పరిణామాలకు అధికార యంత్రాంగం బాధ్యత వహించాల్సి ఉంటుందని వివరించడమైనది. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ఎర్ర సాయి కుమార్, ప్రవీణ్, భాస్కర్,యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల తస్మాత్ జాగ్రత్త..



**వేములవాడ, జూలై 06 (మన వార్త ప్రతినిధి నందు రావు):** జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్. జిల్లా ప్రజలు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉంటూ సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుంటూ వారి ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ సైబర్ నేరాలకు చెక్ పెట్టాలని ,సైబర్ నేరాలకు గురైన వారు వెంటనే ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా దగ్గరిలో ఉన్న పోలీస్ స్టేషన్ సంప్రదించి పిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.మన బలహీనతనే సైబర్ నేరగాళ్ల బలం అని తక్కువ సమయంలో డబ్బులు సంపాదన, వ్యక్తి గత విషయాలు పంచుకోవడం ,మన ప్రమేయం లేకుండా వచ్చే ఓటిపి షేర్ చేయడం, ఆన్లైన్ లో ఉద్యోగాల కోసం వెతకడం,ఆన్లైన్ కస్టమర్ కేర్ నంబర్స్ వెతకడం,మొబైల్ ఫోన్ కి వచ్చే అనుమానిత లింక్స్ పెరితో ఎరవేసి క్లిక్ చేయగానే మన అకౌంట్ లో ఉన్న డబ్బుకు ఊడ్చేస్తారని,ఇలాంటి సైబర్ మోసాలు ఎక్కవగా జరుగుతున్నయని, ఇట్టి సైబర్ మోసాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.సైబర్ మోసగాల్లో చేతిలో మోసపోయిన బాధితుల కోసం జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ లో సైబర్ వారియర్స్ ని నియమించడం జరిగిందని సైబర్ నేరాలకు గురైనవారు నేరుగా మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో లేదా ట్రోల్ ఫ్రీ నంబర్ 1930 కి కాల్ చేసి పిర్యాదు చేయలని తెలిపారు.

## బొగ్గు బ్లాకుల వేలాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి!

**భద్రాది కొత్తగూడెం, జూలై 6(మన వార్త ప్రతినిధి ప్రసాద్)** భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ డిమాండ్.కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని ప్రైవేటీకరణ చేసి నిర్వీర్యం చేయాలని కృత నిశ్చయంతో పని చేస్తున్నదని, అందులో భాగంగానే బొగ్గు బ్లాకుల వేలాన్ని ప్రకటించిందని , మన రాష్ట్ర ప్రభుత్వానికి సింగరేణి సిరులను పండించి , మన రాష్ట్ర ఆదాయంలో పెద్దపీట వేసి భాగస్వామ్యాన్ని వహిస్తున్నదని , అటువంటి సింగరేణిని నిర్వీర్యం చేసే బొగ్గు బ్లాక్ ల వేలాన్ని వెంటనే ఆపివేయాలని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కవి సినీగీత రచయిత గాయకులు సమాజసేవకులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ డిమాండ్ చేశారు.మేమంతా ఈ నల్ల బంగారం సింగరేణి ప్రాంతంలోనే జన్మించామని , నా తండ్రి, మా అన్నయ్య ,నా భార్య , నా బావమరుదులు ఎంతోమంది సింగరేణి సంస్థలో పని చేసి , ఇంకా పనిచేస్తున్నారని , సంఘ నాయకులైన అపరబాలు అల్లిశంకర్ , సినీ నటులు తాండూరు ధనరాజ్, స్వర సంగీత విద్వాన్ కలవల రాందాస్ నువ్వు కూడా సింగరేణి మాజీ ఉద్యోగులేనని సింగరేణి కార్మికులకు కల్పతరువైన సింగరేణి సంస్థను దివాలా తీయించి వేలాది కార్మికుల పొట్టను కొట్టే దుర్మార్గ చర్యలను కేంద్ర ప్రభుత్వం విడనాడాలని ఆచార్య డాక్టర్ మద్దెల హితవు పలికారు.మన ఆదర్శ డైనమిక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఈ సింగరేణి జిల్లాల సూర్యుడు, అపరిమిత మేధావి అభ్యుదయ వాది అంబేద్కర్ వాది అయిన డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క నిన్న ఢిల్లీలో ప్రధానమంత్రి మోడీని కలిసి , బొగ్గు బ్లాకుల వేలం యోచనను విరమించుకోవాలని వినతి పత్రం సమర్పించడం జరిగిందని , అందువలన తప్పకుండా మోడీ మన నాయకుల అభిమతాన్ని గౌరవించి తప్పకుండా విరమించుకుంటారని ఆశాభావాన్ని ఆచార్య డాక్టర్ మద్దెల వ్యక్తపరిచారు.ఈ సమావేశంలో ఆచార్య డాక్టర్ మద్దెల శివ కుమార్ తో పాటు సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా హనుమంతు టిఎంఆర్పిఎ్రాష్ట్ర కార్యదర్శి గుండా రమేష్ , అంబేద్కర్ సంఘ నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు అపరబాలు అల్లి శంకర్, మరొక రాష్ట్ర ఉపాధ్యక్షులు మందా వెంకన్న,రాష్ట్ర ఆర్గనైజర్ స్టీవెన్ లాజరస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు వేల్పుల ప్రతాప్ యాదవ్, వంశీ, మహేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో రైతులకు కోడెలు పంపిణీ



**వేములవాడ జులై 06 ( మన వార్త ప్రతినిధి )** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి కోడెలను శనివారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని గోశాల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ పట్టణ శాఖ అధ్యక్షుడు చిక్కుడు మల్లేశం చేతుల మీదుగా అర్హులైన రైతులకు కోడెలను అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వేములవాడ రాజన్నకు భక్తులు సమర్పించే కోడెలను వాటి సంరక్షణ నిమిత్తం రైతులకు అందజేయడం సంతోషంగా ఉందన్నారు.చాలా కాలంగా రాజన్న గోశాలలో కోడెలు అనారోగ్యంతో చనిపోతున్న సంఘటనలు బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.కోడెల సంరక్షణ కోసం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో తాము అనేక పోరాటాలు చేసినట్లు పేర్కొన్నారు.దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాజన్న కోడెలను వాటి సంరక్షణ నిమిత్తం రైతులకు ఉచితంగా అందజేస్తున్నందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.రాజన్న కోడెల సంరక్షణ విషయంలో ఆలయ అధికారులతో పలుమార్లు సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు ఉచితంగా పంపిణీ చేయడానికి కృషి చేసిన ప్రభుత్వ విప్,స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలిపారు.హిందువులు ఆరాధ్య దేవతగా కొలిచే గోమాతలను సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలని కోరారు.కోడెల విషయంలో రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్నా విశ్వహిందూ పరిషత్ నాయకులను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజన్న ఆలయ అధికారులు,గోశాల సిబ్బందితో పాటు పెద్ద ఎత్తున రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చెట్లు నాటిన బిజెపి నాయకులు



**చందుర్తి మండల్, జూలై 06: (మన వార్త ప్రతినిధి ముఖేష్):** భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డాఎం శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా రుద్రంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బిజెపి రాష్ట్ర నాయకులు,వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ డాఎం చెన్నమనేని వికాస్ మొక్కలు నాటారు,ఈ సందర్భంగా వికాస్ మాట్లాడుతూ జూలై 6 డాఎం శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా దేశ ప్రధాని నరేంద్రమోడీ గారు ఏక్ పెడ్ మాకే నామ్ అభియాన్(అమ్మ పేరుతో చెట్టు నాటాలి) అని పిలుపునిచ్చారు అని ,దీనిలో భాగంగా చెట్లు నాటుతూ ఒక తల్లి పిల్లని ఎలా పెంచుతుందో మనం నాటిన చెట్లని కూడా అలా పెంచాలని,చెట్లు వాతావరణ సమతుల్యతను కాపాడుతాయి అని,వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని అన్నారు, డా. ముఖర్జీ "ఎక్ దేశమే దో విధాన్, ధో ప్రధాన్,ధో నిషాన్ నహీ చలేగా" అంటూ జాతి జాగృతం కోసం గళమెత్తిన మార్గదర్శి,నిరంతరం దేశం కోసమే పరితపించి ,దేశం కోసమే బలిదానం అయ్యిన మహోన్నతమైన వ్యక్తి డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని వారిని స్ఫూర్తిగా తీసుకొని కార్యకర్తలు ముందుకు సాగాలని,దేశ హితం కోసం పాటు పడాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నంద్యాడపు వెంకటేష్,బిజెపి మండల అధ్యక్షులు అల్లూరి అశోక్ రెడ్డి,సీనియర్ నాయకులు పడాల గణేష్, కర్నవత్తుల వేణు,పడాల నరేష్, మ్యకాల ఫణీంద్ర,మ్యకల శ్రీకర్, నంద్యాడపు తిరుపతి, మర్రిపెల్లి దశరథం,మల్యాల శ్రీనివాస్,పడాల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సమస్యలు, కార్మికులకు ఉపాధి, భవిషత్ కార్యాచరణపై సమీక్ష..



**వేములవాడ, జూలై 06 (మన వార్త ప్రతినిధి నందు రావు):** పరిశ్రమలో నెలకొన్న సమస్యలు, కార్మికులకు ఉపాధి, భవిషత్ కార్యాచరణ పై కాటన్, పాలిస్టర్, సైజింగ్, కార్మిక సంఘాల నాయకుల అభిప్రాయాలు తీసుకున్నారు. పవర్లూమ్ పరిశ్రమకు విద్యుత్ సబ్సిడీ ఇవ్వాలని, పాత బకాయిలు మాఫీ చేయాలని, బతుకమ్మ చీరల బకాయిలు విడుదల చేయాలని, కామన్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని, క్లాత్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టాలని, యువతకు ఆధునిక టెక్నాలజీ పై శిక్షణ ఇప్పించాలని, సబ్సిడీ పై ఆధునిక పవర్ లూం యంత్రాలు ఇవ్వాలని, యారన్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని, బకాయి ఉన్న విద్యుత్ బిల్లులు మాఫీ చేయాలని, నూతన క్లాత్ ఉత్పత్తుల ఆర్డర్లు ప్రభుత్వం ఇవ్వాలని వారు కోరారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు.నేత కార్మికుల సమస్యలపై చర్చించిన అంశాలు అన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, పరిశ్రమలో వచ్చిన సమస్యలు పరిష్కరిస్తామని, త్వరలో మరో సమావేశం ఏర్పాటు చేసి భవిషత్ కార్యాచరణ నిర్ణయిస్తామని తెలిపారు. పరిశ్రమను యథావిధిగా కొనసాగించాలని కోరారు.

## బాబూ జగ్జీవన్ రాం జీవితం స్ఫూర్తిదాయకం



**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..**

**వేములవాడ, జూలై 06 (మన వార్త ప్రతినిధి నందు రావు):** దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.శనివారం వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో బాబూ జగ్జీవన్ రాం వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.మాట్లాడుతూ ఆయన చేసిన సేవలు ఈ తరానికి ఒక స్ఫూర్తిగా నిలిచేల కృషి చేయాలన్నారు.నేటి యువత ఆయనని ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలన్నారు.జగ్జీవన్ రామ్ ఒక గొప్ప సంఘసంస్కర్త రాజకీయవేత్త సమాజంలో అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం కులరహిత సమాజం కోసం పోరాడిన ఒక గొప్ప పోరాట యోధుడు అని అన్నారు. ఎంపీగా కేంద్ర మంత్రిగా దేశ ఉప ప్రధానిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.జగ్జీవన్ రామ్ కూతురు మీరా కుమారి కూడా అడుగు జాడల్లో నడుస్తూ దేశానికి సేవలు అందించారని,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో స్పీకర్ గా ఉండి తెలంగాణ బిల్లు పాసయ్యె సమయంలో ఉన్నారని గుర్తు చేశారు.ప్రజలను చైతన్యవంతం చేయడంలో ఎప్పుడు ముందు ఉండేవారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిస్సహాయకులకు సహాయం చేయడానికి అరుగ్యారెంటీలని అమలు చేస్తోదన్నారు.ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి రైతు రుణమాఫీ చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని. అది కూడా ఏకకాలంలో రుణమాఫీ చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. 2008 లో మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నపుడు ఉమ్మడి రాష్ట్రంలో ఏకకాలంలో రైతులకు 68 వేల కోట్లు రుణమాఫీ చేశామని మళ్ళీ ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీతో రాష్ట్రంలో 31 వేల కోట్లు చేయడం జరుగుతుందని అన్నారు.రైతు బంధును రైతు భరోసాగా పేరు మార్చామని గతంలో గుట్టలకు రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు బంధు ఇచ్చారని కానీ ఇప్పుడు నిజమైన రైతులకు ఇస్తామని, దానికోసం రాష్ట్రప్రభుత్వం కమిటీ వేసిందన్నారు.రానున్న రోజుల్లో ఆయన ఆలోచన పూర్తిగా తీసుకొని పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తోడ్పడుతానని అన్నారు.

## డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



**శంకరపట్నం,జూలై 06(మనవార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)** భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకొని జూన్ 23 నుంచి జూలై 6వరకు జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు ఎనుగుల అనీల్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ నాటి ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాటం చేసిన ఆధ్యుడని అన్నారు.ఆయన చిత్రపటానికి బిజెపి నాయకులు పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు.అనంతరం గ్రామ పంచాయతీ కార్మికులకు, బాటసారులకు పండ్లు పంపిణీ చేశారు.అంతకుముందు కరీంపేటలో బూత్ స్థాయిలో బిజెపి కార్యకర్తలు మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి దాసారపు నరేందర్,సోషల్ మీడియా ఇంచార్జీ పల్లే శివారెడ్డి,శక్తి కేంద్ర ఇన్చార్జులు,రాసమల్ల శ్రీనివాస్, మొల్గూరి ప్రశాంత్,ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు బిజిలి సారయ్య,సీనియర్ నాయకులు గూళ్ళ రాజు,తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**చందుర్తి మండల్, జూలై: 06 (మన వార్త ప్రతినిధి ముఖేష్):** రుద్రంగి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఆవరణలో తెలంగాణ ప్రభుత్వం, అటవీ శాఖ వారి ఆధ్వర్యంలో చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొని మొక్కలను నాటారు.

## బొల్లారం బీజేపీ ఉపాధ్యక్షుడిగా శ్రీకాంత్ చారి



**పటాన్ చెరువు, జులై 06(మన వార్త ప్రతినిధి డి.రాము):** ఐడిఎ బొల్లారం మున్సిపాలిటీ బీజేపీ పార్టీ టౌన్ ఉపాధ్యక్షుడిగా బొల్లారం మున్సిపల్ కు చెందిన సీనియర్ నేత శ్రీకాంత్ చారి నియమితులయ్యారు.ఈ మేరకు శనివారం బొల్లారం బీజేపీ పార్టీ టౌన్ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆయన కు నియామకం పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ చారి మాట్లాడుతూ తనపై నమ్మకం తో పార్టీ పదవి ఇచ్చినందుకు పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, క్రమశిక్షణ గల కార్యకర్తగా పనిచేస్తానని పార్టీ పదవిలో నియమించినందుకు పార్టీ సీనియర్ నేతలకు, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు



**గంభీరావుపేట జూలై 6 (మన వార్తా ప్రతినిధి)** గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం రోజున మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మరియు కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పాప గారి రాజు గౌడ్ ఎడబోయిన ప్రభాకర్ యదుల్ల, తో పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరగా పూర్తి చేయాలి..



**-విద్యా శాఖ అధికారులతో సమీక్షలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**వేములవాడ, జూలై 06 (మన వార్త ప్రతినిధి నందు రావు):** అమ్మ ఆదర్శ పాఠశాల(ఏ.ఏ.పీ) కింద స్కూళ్ళలో మిగితా చివరి దశ పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులు, బడిబాట, స్కూల్ యూనిఫాంలు, పుస్తకాల పంపిణీ పై జిల్లా విద్యా శాఖ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాలులో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ రమేష్ కుమార్ జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేపట్టిన మరమ్మత్తు పనుల వివరాలను తెలిపారు. జిల్లాలో మొత్తం 511 పాఠశాలలు ఉన్నాయని, మొత్తం 283 స్కూల్స్ లో పనులు మొదలు పెట్టామని వివరించారు. 248 పాఠశాలల్లో మొత్తం మరమ్మత్తు పనులు పూర్తి అయ్యాయని వెల్లడించారు. మిగితా 35 పాఠశాలల్లో పనులు రానున్న వారం రోజుల్లో పూర్తి చేస్తామని ఆయా మండలాల పనులు చేపట్టిన అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్కూళ్ళలో ఒక జత యూనిఫాం పంపిణీ చేశామని, రెండవ జత త్వరలో అందజేస్తామని, పుస్తకాలు, నోట్ బుక్స్ అందజేశామని తెలిపారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడాతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టుల్లో శిక్షణ ఇవ్వాలని పిలుపు నిచ్చారు. ఈ సమీక్షలో జెడ్పీ సీఈఓ ఉమారాణి, ఈడబ్ల్యూఐడీసీ ఈఈ అనిత సింగనాథ్, డీఈఓ రమేష్ కుమార్, పీఆర్ ఈఈ సూర్య ప్రకాష్, ఇరిగేషన్ ఈఈ అమరేందర్ రెడ్డి, పలు ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులకు నిరసనగా నల్లటి బ్యాడ్జీలతో,సంకెళ్ళ తో నిరసన



**వేములవాడ, జూలై 06 (మన వార్త ప్రతినిధి నందు రావు):** నిరుద్యోగుల మార్చ్ టీజీపీఎస్సీ ముట్టడిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జరిగిన అక్రమ అరెస్టులకు నిరసనగా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈరోజు జిల్లా కేంద్రంలో గల చేనేత విగ్రహం దగ్గర నల్ల బ్యాడ్జీలతో సంకెళ్ళతో తో నిరసన కార్యక్రమం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన అక్రమంగ అరెస్టులు చేయడం చాలా సిగ్గుచేటని ఎలక్షన్లో హామీ ఇచ్చిన విధంగా హామీలు అమలయ్యేలా చూడాలని వెంటనే జాబ్ క్యాలండర్ విడుదల చేయాలని. నిరుద్యోగ భృతి ఇవ్వాలని గ్రూప్ వన్ మెయిన్స్ కు 1:100 నిష్పత్తి పాటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది అయ్యా రేవంత్ రెడ్డి గారు ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని మీరు ఇచ్చిన హామీల పైన దృష్టి సారించాలని విద్యార్థులకు నిరుద్యోగ యువతకు వెంటనే న్యాయం జరిగేలా చూడాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ద్వారా కోరడం జరుగుతుంది. విద్యార్థుల పక్షాన నిరుద్యోగుల పక్షాన ఎల్లప్పుడూ భారత రాష్ట్ర సమితి తోడు ఉంటుందని. ఇలాంటి అక్రమ అరెస్టులు. పోరాటాలు విద్యార్థులకు నిరుద్యోగులకు కొత్తేం కాదని తెలంగాణ కోసం కొట్లాడిన యువ కెరటాలని. వారికి ఇచ్చిన హామీలు నెరవేరేంతవరకు మళ్లీ రోడ్ల మీదకు వచ్చి వారికి న్యాయం జరిగేంత వరకు ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని విడిచి పెట్టేది లేదని వెంటనే న్యాయం జరిగేలా చూడాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్. నాయకులు కోడం వెంకటేష్. శ్రీనివాస్. కోడి రోహిత్ సాయి. మహమ్మద్ రియాజ్. బిట్ల రవితేజ. ఒగ్గు అరవింద్. సందీప్. భాను.నరేష్. తిరుపతి. వావిలాల సాయి ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న రేషన్ షాపులను భర్తీ చేయండి



**– మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి పరమేశ్వర్ రెడ్డి వినతి.**

**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, జులై 6, (మన వార్త)** ఉప్పల్ నియోజకవర్గంలో ఖాళీగా ఉన్న రేషన్ షాపులను భర్తీ చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి కోరారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న రేషన్ షాపులను సైతం అర్హులైన డీలర్లతో సకాలంలో పూర్తి చేయకపోవడంతో వినియోగదారులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నట్టుగా గుర్తు చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని పరమేశ్వర్ రెడ్డి కలిసి ఉప్పల్ నియోజకవర్గంలో ప్రజా పంపిణీ వ్యవస్థ గురించి వివరించారు. నియోజకవర్గంలో ప్రస్తుతం ఉన్న రేషన్ షాపులకు డీలర్లు లేరని, జనాభాకు అనుగుణంగా కొత్తగా రేషన్ షాపుల సంఖ్యను కూడా పెంచాలని కోరారు.

## జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రుద్రంగి మండలం మానాల లో మెగా హెల్త్ క్యాంప్



**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్..**

**వేములవాడ, జూలై 06 (మన వార్త ప్రతినిధి నందు రావు):** రాజన్న సిరిసిల్ల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రతిమ హాస్పిటల్ వారి సౌజన్యంతో రుద్రంగి మండలం మానాల గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఈ నెల 10-07-2024 (బుధవారం) రోజున ఉదయం 10:00 గంటల నుండి నిపుణులైన వైద్యుల చేత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించాడం జరుగుతుందని రుద్రంగి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ శనివారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ కావడానికి , సూదుర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రతిమ హాస్పిటల్ వారి సహకారంతో ఈ నెల 10-07-2024 బుధవారం రోజున మానాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని, రుద్రంగి మండల ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు.మెగా హెల్త్ క్యాంప్ కి సంబంధించిన పోస్టర్ ని అధనపు ఎస్పీ చంద్రయ్య, చందుర్తి సి.ఐ వెంకటేశ్వర్లు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక శాస్త్రాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి..



**జమ్మికుంట, జూలై 06( మన వార్త ప్రతినిధి):** సామాజిక శాస్త్రాలు విలువలకు ప్రాధాన్యం ఇస్తే సైన్స్ వాస్తవాలకు ప్రాధాన్యత ఇస్తుందని అసిస్టెంట్ ప్రొఫెసర్ మధుసూదన్ రెడ్డి అన్నారు.సామాజిక శాస్త్రాల జ్ఞానశాస్త్రం అనే అంశంపై జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఫ్యాకల్టీ ఫోరం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హనుమకొండ కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ డాక్టర్ ఏ. మధుసూదన్ రెడ్డి హాజరై జ్ఞానం, పుట్టుక, స్వభావం పరిమితులు వాస్తవాలు విలువలకు మధ్య ఉండే వైరుధ్యాలు అలాగే సామాజిక శాస్త్రాల పాత్ర మొదలగు అంశాలపై మాట్లాడారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ఫ్రెంచ్ విప్లవం ద్వారా సమాజానికి పరిచయం అయ్యాయని అన్నారు. సామాజిక శాస్త్రాలు విలువలకు ప్రాధాన్యం ఇస్తే సైన్స్ వాస్తవాలకు ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.ఇవి ఎప్పుడు మారుతూ ఉంటాయని,అందుకే సామాజిక శాస్త్రాలను లోతుగా అధ్యయనం చేయవలసినటువంటి అవసరం ఉందని చెప్పారు. విద్యార్థులు, అధ్యాపకులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. అనంతరం వ్యక్తుల్ని వారి జ్ఞానాన్ని సరుకుగా మార్చడం వెనుక ఉన్న రాజకీయ శక్తులు వాటి పరిణామాలపై చర్చించారు.అనంతరం సమావేశాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. రాజశేఖర్ సామాజిక శాస్త్రాల ప్రాధాన్యత వివరించారు.ఎడమ శ్రీనివాస్ రెడ్డి ఈనాటి వక్త మధుసూదన్ రెడ్డి ని సభకు పరిచయం చేశారు. ఈ సమావేశంలో స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ రామమోహన్ రావు, అధ్యాపకులు బి.మహేందర్ రావు, డాక్టర్ టి.శ్రీలత, శ్రీమతి పి.డి. సుజాత, ఆర్. ఈశ్వరయ్య డాక్టర్ వి. స్వరూప రాణి, పి.శ్రీనివాస్ రెడ్డి ఎల్ రవీందర్, డాక్టర్ రవి ప్రకాష్ ,డాక్టర్ సుష్మ, సాయి, ప్రశాంత్ ,అరుణ్ నాన్ టీచింగ్ స్టాఫ్ తిరుపతి, రఘు, ప్రశాంతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలి..



**-సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి.**

**జమ్మికుంట, జూలై 06( మన వార్త ప్రతినిధి):** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ సభ్యుల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు శనివారం స్థానిక సువర్ణ ఫంక్షన్ హాల్లో ప్రారంభం అయ్యాయి. క్లాసులకు ప్రిన్సిపల్ గా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్ వ్యవహరించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ దేశంలో మతోన్మాదం రోజురోజుకు పెరిగిపోతుందని,జిల్లా స్థాయిలో ఉన్న కార్యకర్తలు సామాజిక స్పృహతో మతోన్మాద చర్యలను ఎక్కడికక్కడ ఎండగడుతూ, రాజకీయంగా సామాజికంగా నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకం కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళ కు 2500 ఇవ్వాలని కల్యాణ లక్ష్మి పథకం కింద పథకం కింద 1,00116, తో పాటు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు కూలీలకు 12000, కౌలు రైతులకు 15000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలం రద్దు చేయాలని, నేరుగా సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేశారు. దేశభక్తి ముసుగులో నేషనల్ మానిటేషన్ పైప్ లైన్ (నగదీకరణ) పేరుతో పది సంవత్సరాల బిజెపి పాలనలో ఆరు లక్షల కోట్ల విలువైన దేశ సంపదను ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పారన్నారు. ఇప్పటికే బీజేపీ ప్రభుత్వం 200 బొగ్గు బ్లాక్లను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు,వర్ణ వెంకటరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్ ,వెలమారెడ్డి రాజిరెడ్డి, మండల నాయకులు కొప్పుల శంకర్, బాసిర సంపత్ రావు, దండిగారి సతీష్, చల్పూరి రాములు, వడ్లూరు కిషోర్, వడ్ల రాజు, గుండేటి వాసుదేవ్, కదిరే రమేష్, గేరే రాజకుమారి, సిరికొండ మధునయ్య, జంబుకం వెంకన్న, కాస్ చేరాలు, పిట్టల తిరుపతి, గడ్డం శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ ప్రాథమిక విద్యపై శిక్షణ పూర్తి..



**వేములవాడ, జూలై 06 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
జిల్లాలో అన్ని అంగన్వాడీ కేంద్రాల టీచర్లకు నూతన విద్యా విధానం ప్రకారం పూర్వ ప్రాథమిక విద్యపై శిక్షణ పూర్తి రేపటితో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పూర్వ ప్రాథమిక విద్యా అందించడం ద్వారా అంగన్వాడి కేంద్రాలను ఉన్నతంగా తీర్చిదిద్దుతుంది. దినిలో భాగంగా మన జిల్లాలో ఉన్న 587 అంగన్వాడి కేంద్రాలలో ప్రస్తుతం విధుల్లో ఉన్న 568 మంది ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో భాగంగా ప్రియదర్శిని పుస్తకం మరియు పూర్వ ప్రాథమిక విద్యాకర దీపిక వెలువరించడం జరిగింది. జిల్లాలో ప్రతి టీచర్ మూడు రోజుల పాటు శిక్షణ తీసుకోవడం జరిగింది. జిల్లా సంక్షేమ అధికారి ప్రతిరోజు శిక్షణ కేంద్రాన్ని విజిట్ చేసి అనేక అంశాలలో వారికి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా ప్రతి ట్రైనింగ్ క్లాసు కి ప్రత్యేక ప్రొజెక్టర్ ,నోటీస్ బోర్డులు అవసరమైన ఇతర సామాగ్రిని మెటీరియల్ ని అధునాతన డిజిటల్ సౌండ్ సిస్టం అందించడం జరిగింది .రంగురంగుల చార్ట్ లను ఉపయోగించుకొని అందుబాటులో ఉన్న మెటీరియల్ ను ఉపయోగించుకొని ప్రకృతిలో సహజంగా దొరికే వస్తువులను ఉపయోగించుకొని అంగన్వాడీ ఉపాధ్యాయుల మెటీరియల్ ఎలా తయారు చేసుకోవాలి పిల్లలకి అభ్యాసన సామాగ్రిని ఎలా అందించాలి, అభ్యసనని ఎలా మెరుగుపరచుకోవాలి అనే అంశాల గురించి విపులంగా వివరంగా ప్రయోగాత్మకంగా చేసి చూపిస్తూ వివరించడం జరిగింది. శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులందరూ అంగన్వాడీ టీచర్లందరూ చాలా సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఇది వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని దీనిని అమలులో పెడితే విద్యార్థులు అందరిలో మంచి శారీరక అభివృద్ధి,సంభాషణకర్తలుగా మారుతారని, పరిసరాలతో సమన్వయం చేసుకొని సంపూర్ణ మూర్తిమత్వం దిశగా వెళ్తారని ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. జిల్లా సంక్షేమ అధికారి పి. లక్ష్మీరాజం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం రేపటితో ముగియనున్నది. ప్రారంభ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి రాజన్న సిరిసిల్ల జిల్లా శ్రీ పీ లక్ష్మీ రాజం చేతుల మీదుగా పుస్తకాల పంపిణీ చేయడం జరిగింది. అలాగే వేములవాడ మరియు సిరిసిల్ల సిడిపిఓలు ఎల్లయ్య మరియు అలేఖ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లుగా మరియు సహాయకులుగా దివ్య , సరిత , పద్మజ,శంకరమ్మ,సుస్మిత ,మమత,గంగా లక్ష్మీ సూపర్వైజర్లు డిస్టిక్ కోఆర్డినేటర్ బాలకిషన్ బ్లాక్ కోఆర్డినేటర్స్ రాజ్ కుమార్ మరియు రాజు,వింధ్య రాణి, మంజుల అంగన్వాడి టీచర్ మరియు తదితరులు ఉన్నారు.

# పోస్టల్ బీమాను సద్వినియోగం చేసుకోవాలి



**శంకరపట్నం,జూలై 06(మన వార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)**
తపాలా శాఖ,ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ అధ్వర్యంలో అందిస్తున్న భీమాను ప్రజలు వినియోగించుకోవాలని శంకరపట్నం మండలం తాడికల్ సబ్ పోస్ట్ ఆఫీస్ సబ్ పోస్ట్ మాస్టర్ మీస తిరుమలేష్ అన్నారు. తపాలాశాఖ,ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ అధ్వర్యంలో రూ,,10 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు ప్రమాద భీమా పథకాలను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు.ప్రమాదంలో గాయాలతో ఆస్పత్రిలో చేరినా వైద్య ఖర్చులు పొందడంతోపాటు పాలసీ దారు ప్రమాదవశాత్తు మృతి చెందినా,ప్రమాదంలో శాశ్వత అంగవైకల్యం కలిగినా,పక్షవాతం సంభవించిన భీమా మొత్తంతోపాటు,అంత్యక్రియల కొరకు రూ.5వేలు,పాలసీ దారుని పిల్లల విద్య కోసం ఒక లక్ష రూపాయలు,ప్రమాదంలో ఎముకలు విరిగితే రూ.25 వేల వరకు పొందవచ్చున్నారు.పాలసీ గడువు కాలంలో ఒకసారి ఆరోగ్య తనిఖీ, అపరిమిత టెలి కన్సల్టెన్సీప్రయోజనాలు పొందవచ్చునీ తెలిపారు.ఈ భీమా పథకాలను సద్వినియోగం చేసుకుంటే తమపై ఆధారపడిన కుటుంబానికి ఎలాంటి లోటు లేకుండా ప్రయోజనం పొందుతారని పేర్కొన్నారు.తపాలా శాఖ, ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ అధ్వర్యంలో అందిస్తున్న భీమాను ప్రజలు వినియోగించుకోవాలని వీటితోపాటు పిపిఎఫ్,సుకన్య సమృద్ధి,మహిళా సమాన్ సేవింగ్ సర్టిఫికెట్,పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్,రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ మరిన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వినియోగదారులను కోరారు.

# చిల్కానగర్ లో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమం...



**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, జులై 6, (మన వార్త)**
ఉప్పల్ సర్కిల్ చిల్కానగర్ డివిజన్లో షెడ్యూల్డ్ కులాల సేవా సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని అతిథులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడిగా, కేంద్ర మంత్రిగా దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. సుదీర్ఘ కాలంగా వివిధ శాఖల్లో కేంద్రం మంత్రిగా పనిచేసి అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులతో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత ఆయన సొంతమని తెలిపారు. ఇలాంటి మహనీయులను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యతని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులైన మందుముల పరమేశ్వర్ రెడ్డి,జెల్లీ మోహన్, పిట్టల నరేష్, సంఘం అధ్యక్ష కార్యదర్శులు కొంద్ర రాములు, పల్నాటి డేవిడ్,అంతగల్ల అశోక్, పొడిశెట్టి కృష్ణ, రామ్చర్ల బలరాం, నీరుడు అంజన్ కుమార్,అల్లిబిల్లి మహేందర్,చంద్రయ్య పల్నాటి కిష్టయ్య,కొంగర రామచందర్ పడిగం రాంనర్సయ్య,ఎడ్ల పరమేష్,రఘు హరిబాబు,బొల్లం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు


# పెండింగ్ పనులు సత్వరమే పూర్తి చేయాలి



**–చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి**

**మంచిర్యాల్ జూలై 06 (మన వార్త ప్రతినిధి)** పాలకవర్గం లేని మందమర్రి మున్సిపాలిటీ అభివృద్ధి ప్రజల సంక్షేమం కోసం 31 కోట్లు మంజూరు చేయించడం జరిగిందని చెన్నూరు ఎమ్మెల్యే వెంకటస్వామి తెలిపారు. శనివారం మందమర్రిలో విలేకరులతో సమావేశంలో మాట్లాడారు. తన నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు సంబంధించి అధికారులతో చర్చించడం జరిగిందని తెలిపారు. మందమరి మున్సిపాలిటీలో పెండింగ్లో ఉన్నటువంటి పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించానన్నారు. అంతేకాకుండా మందమర్రి మున్సిపాలిటీలో నీ పలువాడులను సందర్శించానని తెలిపారు. ప్రధానంగా 15 16వ వార్డు దీప నగర్ శ్రీపతి నగరలో రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని మున్సిపల్ ఇంజనీరును ఆదేశించారని చెప్పారు .నాయకులు కార్యకర్తలు ప్రజల సమస్యల సాధించేయంగా పనిచేయాలని చెప్పారు. మందమరి మున్సిపాలిటీ నీ మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని చెప్పారు. మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించి మరిన్ని నిధులు మంజూరు చేస్తానని పేర్కొన్నారు .పనులు చెల్లించే ప్రజలకు జవాబుదారీగా అధికారులు పనిచేయాలని పేర్కొన్నారు. ప్రతినెల ప్రజలకు సంబంధించి రివ్యూ మీటింగ్ లో అధికారులతో నిర్వహిస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆ యా కుల సంఘాల నాయకులు ఎమ్మెల్యేకు వినతి పత్రాలు సమర్పించారు. అనంతరం ఆయన మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో వన సంరక్షణకు ప్రతి ఒక్కరు విచ్చేయాలని కోరారు. ఇంటి పరిసర ప్రాంతాలతో పాటు ఖాళీ స్థలాలలో మొక్కలు నాటే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలన్నారు. ప్రజారోగ్యం పర్యావరణ పరిరక్షణతోనే సాధ్యమవుతుందన్నారు. అంతకుముందు మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. మున్సిపాలిటీలో పెండింగ్ ఉన్నటువంటి పనులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు డి సుమతి ఇంజనీర్ అచ్యుత్ సిబ్బంది ఎమ్మెల్యేలు సాల్వతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధం సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అఖండ భారతవని కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప వ్యక్తి శ్యామ ప్రసాద్ ముఖర్జీ...



**జమ్మికుంట, జూలై 06( మన వార్త ప్రతినిధి):**
ఏక్ దేశ్ మే దో నిశాన్, దో ప్రధాన్, దో విధాన్ నహీ చెలేగా అనే నినాదం వినగానే మన కళ్ల ముందు కదిలే గొప్ప నేత, దేశ సమైక్యత కోసం ప్రాణాలర్పించి ఆర్టికల్ 370ని రద్దు కోసం జమ్మూకశ్మీర్ ను దేశంలో సమైక్య భాగంగా గుర్తించాలంటూ ఉద్యమించిన మహానేత, జాతీయవాది , భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. బిజెపి జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముందుగా శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు పతాకాలు, ఇద్దరు ప్రధానులు ఉండరాదని గర్జించి జాతి జాగృతి కై గల మెత్తిన మార్గదర్శి , నిరంతరం దేశం కోసమే తపించిన భరతమాత ముద్దుబిడ్డ శామాం ప్రసాద్ ముఖర్జీ శ్యామా ప్రసాద్ ముఖర్జీ అన్నారు. ప్రధానంగా కాశ్మీర్ కు ప్రత్యేకతను కలిగించే 370 ఆర్టికల్ రద్దు కోసం ఆయన ఎనలేని పోరాటం చేశారన్నారు., భారత జాతీయ కాంగ్రెస్ విధానాన్ని వ్యతిరేకించి, ఒక రాష్ట్రానికి ప్రత్యేక జెండా ,రాజ్యాంగం, ప్రధానమంత్రి ఉండడాన్ని నిరసిస్తూ జమ్మూ కాశ్మీర్ స్వేచ్ఛ స్వతంత్రం కోసం ఎనలేని పోరాటం చేశారన్నారు. 1951న జనసంఘ్ పార్టీని స్థాపించి, దేశంలో తొలి హిందూ వాద రాజకీయ పార్టీని స్థాపించిన నేతగా శ్యామ ప్రసాద్ ముఖర్జీ స్థానం పొందారన్నారు. ముఖ్యంగా జమ్మూ కాశ్మీర్ స్వేచ్ఛ స్వసంత్రం కోసం సాగిన ఉద్యమంలో 1953 మే 11న అరెస్ట్ అయిన ముఖర్జీ , పోలీస్ కస్టడీలోనే అనుమానాస్పద స్థితిలో మరణించారన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన తొలిదశలో ఒక గొప్ప దేశభక్తుడైన శ్యామ ప్రసాద్ ముఖర్జీని కోల్పోయిందన్నారు. డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధన కోసం బిజెపి నిరంతర కృషి చేసిందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రధాని మోదీ 370 ఆర్టికల్ ను రద్దు చేశారన్నారు. , డాక్టర్ శామ ప్రసాద్ ముఖర్జీ కలను ప్రధాని మోదీ నెరవేర్చారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. భారతీయ జనతా పార్టీకి బీజం వేసి, నేడు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిన బిజెపికి మార్గదర్శి అయిన శ్యామ ప్రసాద్ ముఖర్జీ సేవలను గుర్తు చేసుకుంటూ ప్రతి ఏటా పార్టీ అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు.

# మొలంగూర్ లో విద్యుత్ స్టార్టర్ చోరీ

**శంకరపట్నం,జూలై 06(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** మొలంగూర్ గ్రామంలో వ్యవసాయ బావి దగ్గర స్టార్టర్ చోరీకి గురైంది.గ్రామానికి చెందిన పూదరి సంపత్ సెల్ఫోన్ టవర్ సమీపంలో తనకున్న ఎకరం పొలంలో వ్యవసాయం చేసుకుంటున్నాడు.ఈ క్రమంలో శనివారం ఉదయం పొలానికి నీళ్లు పెట్టేందుకు వ్యవసాయ బావి వద్దకు వెళ్లి చూడగా అందులో స్టార్టర్ లేదు.శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసినట్టు ఆయన తెలిపారు.దాని ఖరీదు సుమారు 3 వేల వరకు ఉంటుందని అన్నాడు.కానీ మండలంలో ప్రతి రోజూ ఏదో ఒక చోట దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి.పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టాలని మండల ప్రజలు కోరారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు రిమాండ్

**– ఎస్సై బి.రామ్మోహన్..**




**గంభీరావుపేట, జులై 6 (మన వార్తా ప్రతినిధి )** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను కేసు నమోదు చేసి రిమాండ్ తరలించిన గంభీరావుపేట పోలీసులు.. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డిపేట మండలం బండ లింగంపల్లి, నారాయణపూర్ గ్రామాలకు చెందిన అల్లేపు వంశీ , బోదాసు అరవింద్ ఇద్దరు తేదీ 28 -6- 2024 రోజున ఉదయం 11 గంటలకు రాగట్లపల్లి మానేరు వాగు నుండి గంభీరావుపేట మండలంకు ఎలాంటి అనుమతి లేకుండా దొంగతనంగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వీరిని ఇసుకతో యుక్తగా పట్టుకొని కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. నేర విచారణ లో భాగంగా తేదీ 05-07-2024 రోజున బోదాస్ అరవింద్, వంశీని లను రిమాండ్ చేసి, కరీంనగర్ జైలుకు తరలించామని ఎస్ఐ రామ్మోహన్ ప్రకటన ద్వారాపేర్కొన్నారు.

# కర్రతో గాయపరిచిన వ్యక్తిని రిమాండ్ కు తరలింపు




**గంభీరావుపేట, జులై 6 (మన వార్తా ప్రతినిధి )** గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ గ్రామానికి చెందిన మల్లారపు రాజయ్య అను వ్యక్తి వారి కుల సంఘం చిట్టి పైసల విషయంలో, వారి కులస్తులు వనభోజనాలకు వెళ్లినప్పుడు అదే గ్రామానికి చెందిన ఇరిగి రాజయ్య ను తేదీ 23.6.2024 రోజున సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో కట్టెతో కొట్టగా అతనికి కాలుకు గాయమైనది. ఈ విషయంలో ఇరికి రాజయ్య కూతురు సుమలత ఫిర్యాదుతో కేసు నమోదు చేసి విచారణ అనంతరం శనివారం మల్లారపు రాజయ్యను రిమాండ్ తరలించామని ఎస్సై బి.రామ్మోహన్ ప్రకటన ద్వారా తెలిపారు.